# కళాశాల విద్యా శాఖ
# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



శ్రీ . వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారు
గౌరవ ముఖ్యమంత్రివర్యులు
ఆంధ్రప్రదేశ్



శ్రీ. బొత్స సత్యనారాయణ గారు
గౌరవ విద్యాశాఖామంత్రి
ఆంధ్రప్రదేశ్

# 2020 నూతన విద్యావిధానం నేపథ్యంలో విద్యార్థికి మద్దతునిచ్చే నవ్యావిష్కరణలు

"విద్య అంటే ఇతరులకు బుజువుగా చూపించే ఏదో ఒక డిగ్రీ తాలూకు ధృవపత్రం కాదు. వాస్తవిక జీవితంలో ఇతరులతో వ్యవహరించేతీరు,చర్యలు, భాషావైఖరుల విధానమే సిసలైన విద్యగా భాసిస్తుంది"



శ్రీ జె. శ్యామలరావు IAS
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
ఉన్నత విద్య, ఆంధ్రప్రదేశ్



డా. పోల భాస్కర్ IAS
కమీషనరు
కళాశాల విద్యాశాఖ , ఆంధ్రప్రదేశ్

**కళాశాల విద్యాశాఖ**
**గరుడాద్రి టవర్స్, మంగళగిరి**

# కమీషనరువారి సందేశం

**ప్రియమైన విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, భాగస్వాములందరికీ(లబ్దిదారులందరికీ) కళాశాల విద్యాశాఖ తరఫున శుభాకాంక్షలు.**

సంస్థ యొక్క సమున్నతాశయాల దిశగా భవిష్యద్దర్శనంతో ఉమ్మడి లక్ష్యాల సాధనకు వ్యక్తిగత సామర్థ్యాలను ఏకీకృతం చేయడమే జట్టుకృషి. ఈ సమష్టి కృషి సామాన్య ప్రజానీకం అసాధారణమైన ఫలితాలనందుకొనుటకు ఆలంబనమైన దోహదకారి.

- (Andrew Carnegie) ఆండ్రూ కార్నీ.

ఈ కరదీపిక ద్వారా కళాశాలవిద్యా శాఖ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, నవ్యావిష్కరణలను మీ ముందుంచడం మాకెంతో ముదావహం. కళాశాల విద్యా శాఖ ఛత్రం క్రింద ఉన్న ఉన్నతవిద్యాలయాలలో కాలానుగుణంగా నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడానికి అవసరమైన మార్గదర్శకాలను రూపొందిస్తున్నది.

కళాశాల విద్యాశాఖ 2020 నూతన విద్యావిధానానికి అనువైనరీతిలో గుణాత్మకమైన నవ్యావిష్కరణలెన్నిటినో అమలు చేస్తున్నది. NAAC గుర్తింపుపొందుటకు, NIRF ర్యాంకు నందుకొనుటకు, కళాశాలలకు మార్గదర్శకత్వం వహించి తోడ్పాటునందించడం, విద్యార్థుల మరియు అధ్యాపకుల హాజరు పర్యవేక్షణకు TLP App విధానం, విద్యార్థి పురోగతిని మదింపు చేయడానికి CIA, సామాజిక స్పృహ పెంపొందించుటకు విద్యార్థులను సామాజిక సేవా ప్రక్రియలో భాగస్వామ్యం చేసే CSP ని కోర్సులో అంతర్భాగం చేయడం, ఉపాధి భరోసానిచ్చే కోర్సులను ప్రవేశపెట్టడం వంటి నాణ్యతా ప్రమాణాలను బలోపేతం చేసే నవకల్పనలెన్నిటినో చేపట్టింది. వెరశి, విద్యార్థికి లబ్ది చేకూర్చే విధంగా కళాశాల విద్యాశాఖలో భాగస్వాములైన వారందరి సర్వతోముఖాభివృద్ధికి పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

వినూత్నమైన పలు కార్యకలాపాలను దిగ్విజయంగా అమలుచేయడానికి మీరందిస్తున్న సహకారం అభినందనీయం. భవిష్యత్కాలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను సమున్నతస్థానంలో నిలబెట్టే మరిన్ని పురోభివృద్ధి కార్యక్రమాలను తలపెట్టడానికి ముమ్ముందు సైతం ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తారని మనసారా ఆకాంక్షిస్తున్నాను.

**డా. పోల భాస్కర్, IAS**
**కళాశాల విద్యాశాఖ , ఆంధ్రప్రదేశ్.**

# కళాశాల విద్యాశాఖ నేపథ్యం

రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు మారుమూల ప్రాంతాలలో నివసించే నిరుపేదలు మొదలుకొని అత్యంత నిర్భాగ్యులతో సహా అన్ని వర్గాల వారి విద్యాపరమైన అవసరాలను తీర్చడంలో కృతార్థమౌతున్నాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు సాలుసరి లక్షకు పైగా విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తుండగా, వారిలో 48.7% విద్యార్థినులు, 29% ఎస్.సి, 11.9% ఎస్.టి, 46.94% బి.సి మరియు 12.14% ఇతర విద్యార్థులు లబ్ది పొందుతున్నారు. ఈ విద్యార్థులకు విజ్ఞానవంతమైన నైపుణ్యాత్మకమైన విద్యను అందించుటలో 4000 మంది శాశ్వత, విలీన, ఒప్పంద, అతిథి అధ్యాపకులు నిమగ్నమై ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కళాశాల విద్యాశాఖ పాలనా పరిధిలో 166 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు మరియు 55 ప్రైవేటు ఎయిడెడ్ కళాశాలలు పనిచేస్తున్నాయి. 2020 నూతన విద్యా విధానం దృష్ట్యా ఉన్నత విద్య సంధికాలదశలో సుస్థిరమైన అభివృద్ధే ధ్యేయంగా పలు సంక్షేమాభివృద్ధి పథకాలనందిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యను ప్రోత్సహిస్తున్నది. తదనుగుణంగా మునుపెన్నడూ ఎరుగని రీతిలో డిగ్రీ విద్యనభ్యసించే కాలంలోనే సాంకేతిక నైపుణ్యాలలో విద్యార్థులకు అత్యాధునిక శిక్షణనందిస్తూ విద్యార్థి కేంద్రిత నవ్యావిష్కరణల అమలులో కళాశాల విద్యారథం అప్రతిహతంగా సాగిపోతున్నది. 2030 నాటికి ఉన్నత విద్యాసంస్థలు విద్యార్థికి మరింత చేరువై నాణ్యమైన విద్యనందించేరీతిలో భవితకు సిద్ధం కావాలని 2020 నూతన విద్యా విధానం నొక్కి వక్కాణిస్తుంది.

ఇట్టి సంక్లిష్టదశలో కళాశాల విద్యాశాఖ ముందడుగు వేసి మారుమూల గ్రామాదులలో ఉన్నత విద్యనభ్యసించాలని ఆకాంక్షించే అనేకమంది ఔత్సాహక విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను మరింత చేరువయ్యేలా చేయడం కోసం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు అందించే కోర్సులు, సదుపాయాలు, నిర్వహించే కార్యకలాపాలు, అధ్యాపకులు, ప్రణాళికా వ్యూహాలన్నిటినీ వివరాలతో సహా పొందుపరిచి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సులువుగా అవగతమయ్యేవిధంగా విశేషమైన కరదీపికగా అందుబాటులోకి తేవడమైనది.

# కళాశాల విద్యాశాఖ నేపథ్యం

| క్రమ సంఖ్య | ప్రస్తుత పరిస్థితి | ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు |
|---|---|---|
| 1 | మొత్తం కళాశాలలు | 166 |
| 2 | స్వయం ప్రతిపత్తి గల కళాశాలలు | 14 |
| 3 | స్వయం ప్రతిపత్తి గల కళాశాలలలో CPE కళాశాలలు (College with Potential for Excellence) | 3<br>ప్రభుత్వ కళాశాల (స్వ) రాజమండ్రి<br>ప్రభుత్వ మహిళా కళాశాల(స్వ) గుంటూరు<br>డి.కె. ప్రభుత్వ మహిళా కళాశాల (స్వ), నెల్లూరు |
| 4 | Department of BioTechnology (DBT) Star Colleges | 1<br>ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వ) అనంతపురం |
| 5 | NAAC గుర్తింపు పొందిన కళాశాలలు | 66 |
| 6 | 2020-21 నుండి UGC B.Voc కోర్సు కలిగి వున్న కళాశాలలు | 26 GDCs |
| 7 | ఉపాధి శిక్షణ నిబిడీకృతమైవున్న డిగ్రీ కోర్సులనందిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు | 17 |
| 8 | NIRF Rankings in 2021 | 1 |
| 9 | మహిళాకళాశాలలు | 24 |

**కళాశాల విద్యాశాఖ విశిష్ట లక్షణాలు**

# విద్యార్థికి అందుబాటులో

**రాష్ట్ర వ్యాప్తంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలవారికి, బాలికలకు (మహిళలకు) ఉన్నత విద్యను మరింత అందుబాటులోకి తేవాలనే ఉదాత్తాశయంతో కళాశాల విద్యాశాఖ పనిచేస్తున్నది.**

## స్థూల నమోదు నిష్పత్తిని (GER) పెంచుటకు వ్యూహాలు

18-23 సంవత్సరాల వయస్సులో ఉన్నవారు ఉన్నత విద్యనభ్యసించే శాతం ఆధారంగా జాతీయ మరియు రాష్ట్రస్థాయిలో స్థూల నమోదు నిష్పత్తి లెక్కగట్టబడుతుంది. నీతి ఆయోగ్ కమీషన్ స్థూల నమోదు నిష్పత్తి పెంపుదలను సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా నియమించింది. 27.1.%గా ఉన్న జాతీయ స్థూల నిష్పత్తి నమోదుతో పోల్చినపుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల నమోదు నిష్పత్తి 35.1% ఉండగా, 2030 నాటికి దానిని 50% నికి చేర్చాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నది.

- పరిసర గ్రామాదులను, జూనియర్ కళాశాలలను, పూర్వ విద్యార్థులను,ఇతర భాగస్వాములను అనుసంధానించుట ద్వారా డిగ్రీ కళాశాలలో చేరే విద్యార్థుల సంఖ్యను పెంచడానికి అవసరమైన మార్గదర్శకాలను కళాశాల విద్యాశాఖ అందిస్తున్నది.
- దానితో పాటుగా సామాజిక, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని యుజిసి, ఢిల్లీ వారి సౌజన్యంతో ఉపాధి కోర్సులను, వృత్తి విద్యా కోర్సులను అందిస్తూ, సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ వారి సహకారంతో ఉపాధి శిక్షణ నిబిడీకృతమైన కోర్సులను ప్రవేశపెట్టి, ఔత్సాహిక విద్యార్థులకు ఉపాధి శిక్షణ నందిస్తూ, శిక్షణ కాలంలో వేతన భత్యాలు పొందేవిధంగానూ, కోర్సును పూర్తి చేసిన పిదప ఉద్యోగ నియామకాలు చేపట్టే విధంగా పలు వ్యూహాత్మక మార్పులకు అంకురార్పణ చేస్తున్నది.
- 12 కోట్లతో విద్యాపరంగా వెనుకబడ్డ జిల్లాల్లో అత్యంతావశ్యకత గల ప్రాంతాలలో బాలురకు బాలికలకు వసతి గృహాల సదుపాయాన్ని కల్పిస్తూ 8 నూతన ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఏర్పాటుచేయడమైనది. మౌలిక సదుపాయాల ఏర్పాటుకు 4 కోట్లు కేటాయించుట ద్వారా మరొక ఐదు కళాశాలలను ఆదర్శ డిగ్రీ కళాశాలలుగా నవీకరించడమైనది.
- జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెననందించుట ద్వారా అర్హులైన విద్యార్థులందరూ ఉన్నత విద్యనభ్యసించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన సహకారాన్ని అందిస్తున్నది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరుతున్న విద్యార్థుల సంఖ్యలో పురోగతి

| విద్యా సంవత్సరం | మొదటి సంవత్సరం | | % | రెండవ సంవత్సరపు విద్యార్థులు | మూడవ సంవత్సరపు విద్యార్థులు | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| | కేటాయించిన సీట్లు | చేరిన విద్యార్థులు | | | | |
| 2019-20 | 54384 | 31501 | 57.92 | 25741 | 24950 | 82192 |
| 2020-21 | 51676 | 38830 | 75.14 | 31501 | 25741 | 96072 |
| 2021-22 | 53206 | 41843 | 78.64 | 38830 | 31501 | 112174 |

## లింగసమానత్వ సూచికలో పురోగతి

- మహిళా విద్యార్థులను ఉన్నత విద్య దిశగా ప్రోత్సహించుటకు, ఔత్సాహిక విద్యార్థినులకు ఉన్నతవిద్యను అందుబాటులోకి తేవడానికి రాష్ట్రంనందు గల మొత్తం 166 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రత్యేకించి మహిళల కొరకు 24 ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలు ఏర్పాటుచేయబడ్డాయి.

- మహిళలను ప్రోత్సహించుటకు, ఉన్నత విద్య నందు మహిళల నమోదును పెంచుటకై మరిన్ని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

- ఉన్నత విద్యనందు మహిళలు మరింత ముందుకు కొనసాగేందుకు వీలుగా అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలందు సమీకృత సలహా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి.

- కళాశాలలో ఏర్పాటు చేయబడ్డ మహిళా సాధికార కేంద్రాల ద్వారా విద్యాపరమైన, న్యాయ/చట్ట పరమైన సలహాలు సూచనలందించడం, వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్య పరిరక్షణ, స్వయం ఉపాధి, నవీన వ్యవస్థాపనల వంటి సానుకూల ఫలితాలనందించే పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ మహిళా విద్యార్థులందు కాలానుగుణమైన చైతన్యదీప్తులను వెలిగించడం జరుగుతున్నది.

- నిర్వహణా చట్రపు పరిధిలోగల మహిళా అధ్యాపకులను మరియు మహిళా విద్యార్థులనందరినీ ప్రోత్సహించడం లింగ సమానత్వ సూచిక పెంపుదల యొక్క వ్యూహాత్మక ప్రణాళిక కాగా, అధ్యాకప - విద్యార్థి స్థాయిల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుకుంటూ పురుషులకు ధీటుగా మహిళలు సైతం సమర్థవంతమైన పాత్రను నిర్వహించుటద్వారా సమతౌల్యమైన రీతిలో ఈ సమానత్వ సాధన సాఫల్యమౌతున్నది.

# విద్యార్థికి అందుబాటులో

## వసతి గృహ సదుపాయ వివరాలతో కూడిన మహిళా కళాశాలల పట్టిక
## 2021-22 విద్యాసంవత్సరపు ప్రవేశాలు


| క్ర.సం. | జోన్ | జిల్లా | కళాశాల | కేటాయింప బడిన సీట్లు | చేరిన విద్యార్థినుల సంఖ్య | ప్రవేశాల శాతం | రిమార్కులు | వసతిగృహ సదుపాయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | I | శ్రీకాకుళం | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వ) శ్రీకాకుళం | 700 | 676 | 96.57 | | |
| 2. | I | విశాఖపట్నం | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, అరకు వ్యాలీ | 280 | 190 | 67.86 | | |
| 3. | I | విశాఖపట్నం | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, మర్రిపాలెం | 180 | 145 | 80.56 | | |
| 4. | I | విశాఖపట్నం | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, తగరపువలస | 120 | 37 | 30.83 | 2021-22 నుండి ప్రారంభం | |
| 5. | I | విశాఖపట్నం | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, విశాఖపట్నం | 680 | 649 | 95.44 | | కలదు |
| 6. | II | తూర్పు గోదావరి | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వ), కాకినాడ | 540 | 505 | 93.52 | | కలదు |
| 7. | II | తూర్పు గోదావరి | ఎస్.కె.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, రాజమహేంద్రవరం | 948 | 655 | 69.09 | | కలదు |
| 8. | II | కృష్ణా | సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కంచికచర్ల | 100 | 80 | 80.00 | | కలదు |
| 9. | II | పశ్చిమ గోదావరి | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, నిడదవోలు | 220 | 188 | 85.45 | | |
| 10. | II | పశ్చిమ గోదావరి | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, పాలకొల్లు | 220 | 166 | 75.45 | | |
| 11. | III | గుంటూరు | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వ), గుంటూరు | 1170 | 1018 | 87.01 | | కలదు |
| 12. | III | గుంటూరు | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, బాపట్ల | 150 | 109 | 72.67 | | |
| 13. | III | ప్రకాశం | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, చీరాల | 300 | 196 | 65.33 | | కలదు |
| 14. | III | ప్రకాశం | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఒంగోలు | 220 | 189 | 85.91 | | కలదు |
| 15. | III | నెల్లూరు | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వ), నెల్లూరు | 510 | 393 | 77.06 | | కలదు |
| 16. | IV | అనంతపురం | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, అనంతపురం | 690 | 536 | 77.68 | | కలదు |
| 17. | IV | అనంతపురం | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, హిందూపూర్ | 440 | 328 | 74.55 | | కలదు |
| 18. | IV | చిత్తూరు | సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కలికిరి | 140 | 133 | 95.00 | | కలదు |
| 19. | IV | చిత్తూరు | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, చిత్తూరు | 290 | 231 | 79.66 | | కలదు |
| 20. | IV | చిత్తూరు | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, మదనపల్లి | 330 | 209 | 63.33 | | |
| 21. | IV | చిత్తూరు | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, శ్రీకాళహస్తి | 300 | 163 | 54.33 | | |
| 22. | IV | వై. ఎస్. ఆర్ | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వ), కడప | 780 | 72592.95 | 92.95 | | కలదు |
| 23. | IV | వై. ఎస్. ఆర్ | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, రాయచోటి | 150 | 47 | 31.33 | 2021-22 నుండి ప్రారంభం | |
| 24. | IV | వై. ఎస్. ఆర్ | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, పులివెందుల | 120 | -- | – | 2022-23 నుండి ప్రారంభం | |
| | | | మొత్తం | 9550 | 7668 | 80.29 | | |

# విద్యార్థికి అందుబాటులో

## ఆన్లైన్ ప్రవేశాలు

- ప్రతిభను ప్రోత్సహించడానికి, ప్రావీణ్యతను గుర్తించడానికి, దుర్వినియోగాన్ని అరికట్టడానికి, రిజర్వేషన్ విధానాన్ని సక్రమమైన రీతిలో అమలుచేయడానికి, విద్యార్థి లోకం యొక్క సంక్షేమం మరియు బృహత్తరాశయాల సాధనలో భాగంగా వివాదరహితంగా, పారదర్శకమైన రీతిలో డిగ్రీ ప్రవేశాల నిర్వహణ కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 2020-21 విద్యా సంవత్సరం నుండి ఆన్లైన్ ప్రవేశాల ప్రక్రియను ప్రారంభించడమైనది.

- ఏక గవాక్ష విధానం ద్వారా విస్తృత స్థాయిలో ఎక్కడినుంచైనా కోరుకున్న కళాశాలలో నచ్చిన కోర్సులో చేరే అవకాశం కల్పించబడింది. OAMDC పోర్టల్ ద్వారా ఇంటి వద్ద నుండి గానీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాల సహకారంతోనూ విద్యార్థులు తమ స్థానికత ఆధారంగా కావలసిన కళాశాలకు దరఖాస్తు చేసుకునే సౌకర్యం కలిగిస్తున్నది.




**The 'AP - OAMDC Portal' for Online Admissions**

# విద్యార్థికి అందుబాటులో

## క్రొత్త డిగ్రీ కళాశాలల ఏర్పాటు

- ఉన్నత విద్యను మరింత అందుబాటులోకి తేవాలనే భవిష్యద్దర్శనంతో ప్రతీ నియోజక వర్గ పరిధిలో ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పూనుకోగా, సంబంధిత ప్రతిపాదనలను ఇప్పటికే సమర్పించడమైనది.
- ఉన్నత విద్య సదుపాయాన్ని మరిన్ని ప్రాంతాలకు విస్తరింప చేయడానికి, అనేకమంది విద్యార్థులకు చేరువయ్యే విధంగా 2019 వ సంవత్సరం తరువాత 14 క్రొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయడమైనది. నాలుగు ప్రైవేటు ఎయిడెడ్ కళాశాలలను విలీనం చేసుకోవడమైనది.
- కడపజిల్లా పులివెందుల, ప్రకాశం జిల్లా డోర్నాల, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ, పాణ్యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు మంజూరై 2022-23 విద్యాసంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియను వేగవంతంచేశాయి.
- SKVT కళాశాల రాజమహేంద్రవరం, SKR కళాశాల రాజమహేంద్రవరం, SV డిగ్రీ కళాశాల పార్వతీపురం, BT కళాశాల మదనపల్లి అనే నాలుగు ప్రైవేటు ఎయిడెడ్ కళాశాలలను రాష్ట్ర ప్రభుత్వం విలీనం చేసుకుని వాటిని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలుగా ప్రకటించింది.

## క్రొత్త డిగ్రీ కళాశాలల జాబితా

| క్ర.సం | ప్రారంభింపబడిన సంవత్సరం | జిల్లా | ప్రాంతం | అందిస్తున్న కోర్సుల సంఖ్య | కేటాయింపబడిన సీట్లు |
|---|---|---|---|---|---|
| 1. | 2020-21 | విశాఖపట్నం | ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నక్కపల్లి | 6 | 180 |
| 2. | 2020-21 | కడప | ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వేంపల్లి | 5 | 220 |
| 3. | 2020-21 | చిత్తూరు | ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వెదురుకుప్పం | 5 | 150 |
| 4. | 2021-22 | శ్రీకాకుళం | ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పలాస | 5 | 150 |
| 5. | 2021-22 | శ్రీకాకుళం | ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పొందూరు | 7 | 210 |
| 6. | 2021-22 | శ్రీకాకుళం | ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తొగరాం | 7 | 210 |
| 7. | 2021-22 | విశాఖపట్నం | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, తగరపువలస | 7 | 210 |
| 8. | 2021-22 | తూర్పు గోదావరి | ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ముమ్మిడివరం | 7 | 210 |
| 9. | 2021-22 | ప్రకాశం | ప్రభుత్వ డిగ్రీ కళాశాల, దర్శి | 7 | 210 |
| 10 | 2021-22 | కడప | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, రాయచోటి | 5 | 150 |
| 11 | 2022-23 | కర్నూలు | ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆళ్ళగడ్డ | 5 | 150 |
| 12 | 2022-23 | కడప | ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,పులివెందుల | 5 | 180 |
| 13 | 2022-23 | ప్రకాశం | ప్రభుత్వ డిగ్రీ కళాశాల, దోర్నాల | 4 | 160 |
| 14 | 2022-23 | నంద్యాల | ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాణ్యం | 5 | 150 |

## నాణ్యతా ప్రమాణాలు

**విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, విద్య, పాలనతో సహా సంబంధిత విభాగాలన్నింటిలోనూ సుస్థిరమైన నాణ్యతా ప్రమాణాలను పెంపొందించుటకు అవసరమైన చర్యలన్నిటినీ కళాశాల విద్యాశాఖ చేపడుతోంది.**

### పాఠ్యప్రణాళిక సవరణ (పున:కూర్పు)

నూతన విద్యా విధాన అమలులో భాగంగా, APSCHE మార్గదర్శక సూత్రాలతో విద్యార్థుల అభిరుచులు, ఆసక్తులు,లక్ష్యాల ఆధారంగా బహుళ , అంతరాంశ నైపుణ్య పాఠ్యాంశాలను ఎంపిక చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ, తదనుగుణంగా పాఠ్యాంశాలను నవీకరించిన CBCS విధానాన్ని 2020-21 నుండి అన్ని కళాశాలలలో ప్రవేశపెట్టడమైనది.

- విద్యార్థి ఆసక్తి మేరకు మూడేళ్ళ డిగ్రీ కోర్సు లేదా నాలుగేళ్ల ఆనర్సు కోర్సు ఎంచుకునే అవకాశం కల్పించబడింది.
- మొదటి మూడు సెమిస్టర్లలో నాలుగు జీవన నైపుణ్య కోర్సులు నాలుగు నైపుణ్యాభివృద్ధి కోర్సులు ప్రవేశపెట్టబడ్డాయి.
- 5వ సెమిస్టరు నందు నైపుణ్యాన్ని పెంపొందించే కోర్సుల పరిచయం.
- 10 నెలల ఉపాధి శిక్షణ : రెండవ సెమిస్టరు అనంతరం రెండు నెలలపాటు సామాజిక సేవాప్రక్రియ, 4వ సెమిస్టరు అనంతరం రెండునెలల పాటు ఉపాధి శిక్షణ, డిగ్రీ మూడవ సంవత్సరంలో 5 లేదా 6వ సెమిస్టరు అనంతరం ఆరు నెలల పాటు ఉపాధి శిక్షణను కోర్సులో అంతర్భాగం చేయడమైనది.

# నాణ్యతా ప్రమాణాలు

## సామాజిక సేవా ప్రక్రియ

- రెండవ సెమిస్టరు అనంతరం విద్యార్థులు రెండునెలల పాటు పరిసర ప్రాంతాలలోపలురకాల సర్వేలు నిర్వహించి సామాజిక సమస్యలను అవగతం చేసుకుని తద్వారా సామాజిక స్పృహను పెంపొందించుకొనుట కొరకు సామాజిక సేవా ప్రక్రియను కోర్సులో అంతర్భాగం చేయడమైనది.
- ఆర్ట్స్, కామర్స్, సైన్స్ విభాగాలవారీగా అత్యుత్తమ CSPని , వాటిని పర్యవేక్షించిన అధ్యాపకులను ప్రతీయేటా పురస్కారాలతో సత్కరించడానికి ప్రతిపాదించింది.
- సామాజిక సేవా ప్రక్రియలో భాగంగా పల్లెలు, వార్డులలో పలు రకాల సర్వేలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు




**Our students @ Villages/Wards as part of CSP activities (Community Outreach)**



# నాణ్యతా ప్రమాణాలు

## ఉపాధి శిక్షణ (Internships/Apprenticeship/On Job training)




సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ముఖ్యకారనిర్వహణాధికారుల సమావేశంలో
మాట్లాడుతున్న కళాశాల విద్యాశాఖ కమీషనరు.
2022-23 విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యనభ్యసించే
విద్యార్థులకు ఉద్యోగావకాశాలను పటిష్ఠంచేసే విధంగా ఉపాధి శిక్షణలో పరిశ్రమలను
భాగస్వామ్యం చేస్తూ సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ తో అవగాహనా ఒప్పందాలు.

నాలుగవ సెమిస్టరు అనంతరం రెండునెలలపాటు మరియు 5 లేదా 6వ సెమిస్టరు అనంతరం 6 నెలలపాటు ఉపాధి శిక్షణ పొందవలసిన విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించవలసిన అధ్యాపకులకు పర్యవేక్షణ మెళకువలను పెంపొందించే దిశగా శిక్షణాశిబిరాలు ఏర్పాటుచేయబడ్డాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 4వ సెమిస్టరు పూర్తిచేసుకున్న విద్యార్థుల సౌలభ్యం కొరకు పరిశ్రమలతో అనుసంధానిస్తూ కళాశాల విద్యాశాఖ http://apcce.gov.in/TSEHome అనే పోర్టల్ ను ప్రారంభించి 25000 పైచిలుకు ఇంటర్న్ షిప్లను విద్యార్థులకు మ్యాపింగ్ చేయబడ్డారు. ఉపాధిసామర్థ్య నైపుణ్యాలను ఆకళింపు చేసుకునేందుకు వీలుగా ముమ్మందు ఉపాధిశిక్షణ సంబంధిత నైపుణ్యాభివృద్ధి కోర్సులను మొదటి మూడు సెమిస్టర్లలోనే విద్యార్థి పూర్తిచేసుకొనుటకు అనువైన ప్రణాళికలను ప్రతిపాదించడమైనది.




The internship portal of the Department of Collegiate Education

# నాణ్యతా ప్రమాణాలు

## సరికొత్త ఉపాధి కల్పన కోర్సుల ప్రారంభం

- వివిధ పారిశ్రామిక సంస్థల సహకారంతో కళాశాల విద్యాశాఖ మూడు మౌలిక ఐచ్ఛికాంశాలలో ఒక పాఠ్యాంశాన్ని సవరిస్తూ 25 ఉపాధి కల్పనా కోర్సులకు సంబంధించిన పాఠ్యాంశాలను సిద్ధంచేయగా రాష్ట్రంలో పలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఈ ఉపాధి కల్పనా కోర్సులు అందిస్తున్నాయి.

- నేషనల్ స్కిల్స్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్ మార్గదర్శకాలననుసరించి 2020-21 విద్యాసంవత్సరం నుండి యుజిసి డిల్లీ వారు మంజూరుచేసిన మూడేళ్ళ బి.వొకేషనల్ కోర్సులను 11 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు అందిస్తున్నాయి.

- 2022-23 విద్యా సంవత్సరం నుండి భారత ప్రభుత్వం, సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ వారి సౌజన్యంతో 18 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉపాధిశిక్షణ నిబిడీకృత కోర్సులను ప్రారంభించాయి. ఉపాధి శిక్షణ ఉద్యోగానుభవంగా పరిగణింపబడుతుండగా, ఉపాధి శిక్షణాకాలంలో విద్యార్థికి రూ.7000/- నుండి రూ.15000/-లు వరకు ఉపకారవేతనంతో పాటు, కోర్సు పూర్తైన తదుపరి ఉద్యోగభరోసా లభిస్తుంది.



The CCE Releasing the Textbooks written by Subject Experts from GDCs

# నాణ్యతా ప్రమాణాలు

## జీవన నైపుణ్య మరియు నైపుణ్యాభివృద్ధి కోర్సుల అమలు

**మొదటి విడతలో భాగంగా 4 జీవన నైపుణ్య కోర్సులను, 13 నైపుణ్యాభివృద్ధి కోర్సులను గుర్తించి నిపుణులైన పాఠ్య రచయితల ద్వారా పాఠ్యాంశాలు, వీడియో మరియు workbook రూపంలో తయారుచేయించి వీటి బోధనపై master trainers కు తర్ఫీదునిచ్చి వారిద్వారా అధ్యాపకులకు ఈ పాఠ్యాంశాల బోధనా విధానంపై శిక్షణ నివ్వడమైనది. ఈ 17 కోర్సులకు సంబంధించిన పాఠ్యాంశాలను ఇంటర్నెట్ మాధ్యమం ద్వారా చూసి, విని చదువుకునే విధంగా రూపొందించి విద్యార్థులకు అందుబాటులో ఉంచడమైనది.**

| సెమిస్టరు | జీవన నైపుణ్య కోర్సు |
|---|---|
| I | మానవీయ విలువలు - వృత్తి నియమాలు |
| II | సమాచార ప్రసార సాంకేతిక విజ్ఞానం |
| III | విశ్లేషణ నైపుణ్యాలు |
| | పర్యావరణ విద్య |

| సెమిస్టరు | సెమిస్టరుకు కోర్సుల సంఖ్య | నైపుణ్యాభివృద్ధి కోర్సు (స్ట్రీమ్) |
|---|---|---|
| I | 01 | పర్యాటక మార్గదర్శనం (ఆర్ట్స్) |
| | | ఇన్సూరెన్స్ ప్రమోషన్ (కామర్స్) |
| | | విద్యుత్ ఉపకరణాలు (సైన్స్; గణిత విద్యార్థులకు) |
| | | మొక్కల పెంపకం (సైన్స్; జీవ శాస్త్ర విద్యార్థులకు) |
| II | 02 | సర్వే & రిపోర్టింగ్ (ఆర్ట్స్) |
| | | సోషల్ వర్క్ మెథడ్స్ (ఆర్ట్స్) |
| | | బిజినెస్ కమ్యూనికేషన్ (కామర్స్) |
| | | లాజిస్టిక్స్&సప్లై చెయిన్ మేనేజ్మెంట్ (కామర్స్) |
| | | సౌర శక్తి (సైన్స్) |
| | | డెయిరీ టెక్నిక్స్ (సైన్స్) |
| III | 01 | ఫైనాన్షియల్ మార్కెట్స్ (ఆర్ట్స్) |
| | | రిటైలింగ్ (కామర్స్) |
| | | పౌల్ట్రీ ఫార్మింగ్ (సైన్స్) |

# నాణ్యతా ప్రమాణాలు

## నిర్వహణా సామర్థ్య నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు

- ప్రధానాచార్యులందరికీ 'కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం', క్రొత్తగా నియామకమైన అధ్యాపకుల కొరకు బోధనాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

- జీవన నైపుణ్య మరియు నైపుణ్యాభివృద్ధి కోర్సులు బోధించే అధ్యాపకులకు శిక్షణనివ్వడం కొరకు మాస్టర్ ట్రైనెర్స్ కు, వారి ద్వారా అధ్యాపకులకు బోధనాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఉపాధిశిక్షణాకాలంలో (internship) పర్యవేక్షక బాధ్యత నిర్వహించవలసిన అధ్యాపకులకు తర్ఫీదు నిచ్చుట కొరకు ముందుగా 200 మంది మాస్టర్ ట్రైనైర్స్ కు శిక్షణనివ్వడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

- ఉపాధి శిక్షణ నిర్వహణ మరియు పర్యవేక్షణ, ఉపాధి కల్పనా నైపుణ్య కోర్సులందు అధ్యాపకులకు శిక్షణనిచ్చుటకొరకు 16 మౌలిక వనరుల కేంద్రాలను (Nodal resource centres) గుర్తించి, తగిన సదుపాయాలతో బలోపేతం చేయడమైనది.



అధ్యాపక నైపుణ్యాభివృద్ధి శిక్షణాశిబిరంనందు భాగస్వామ్య అభ్యాసనలో పాల్గొన్న అధ్యాపకులు

నిర్వహణాసామర్థ్య నైపుణ్యాభివృద్ధి శిక్షణను దిగ్విజయంగా పూర్తిచేసుకున్న అనంతరం గౌరవ కళాశాల విద్య కమీషనరుగారితో ప్రధానాచార్యులు



# నాణ్యతా ప్రమాణాలు

## నిరంతర అంతర్గత మూల్యాంకన విధానాన్ని పటిష్ఠంచేయుట

- ఉన్నత విద్యా విధానంలో నిరంతర అంతర్గత మూల్యాంకనం ఒక నాణ్యతా ప్రమాణంగా పరిగణించబడుతోంది. నిరంతర అంతర్గత మూల్యాంకనా విధానాన్ని కళాశాల విద్యాశాఖ నిరాపేక్షంగా స్వీకరించి, దాని అమలులో అనుసరించవలసిన విధివిధానాల పట్ల ప్రామాణికమైన మార్గదర్శకాలను రూపొందించి కళాశాలలకు దిశానిర్దేశం చేయడమైనది.
- ఈ విధానంలో ప్రతీ విద్యార్థి రెండు మధ్యంతర పరీక్షలు రాయడంతో పాటు, ప్రతీ యూనిట్ నుండి ఒక అసైన్మెంట్ విధిగా సమర్పించడం, సహపాఠ్యాంశ అనుబంధ కార్యకలాపాలైన క్విజ్, సెమినార్, బృంద చర్చలు, క్షేత్ర పర్యటనలు, పాఠ్యేతర కార్యక్రమాలు, పచ్చదనం పరిశుభ్రత వంటి వాటిలో పాల్గొనుట, హాజరు వంటి వాటన్నిటిని పరిగణనలోకి తీసుకుని మూల్యాంకనం చేసే సమీకృత విధానాన్ని ప్రవేశపెట్టడమైనది. వీటికి సంబంధించిన వివరాలనన్నిటినీ కళాశాల విద్యాశాఖవారు రూపొందించిన మార్గదర్శకాల మేరకు సంబంధిత ఫార్మాట్ లో నమోదు చేయబడుతున్నాయి.
- అనుబంధ కళాశాలలు 50 మార్కుల అంతర్గత మూల్యాంకనాన్ని 25 మార్కులకు లెక్కగట్టగా, స్వయంప్రతిపత్తి గల కళాశాలలందు వాటి అంతర్గత మార్కుల కేటాయింపుకు అనుగుణంగా లెక్కగట్టబడతాయి.

| క్రమ సంఖ్య | మూల్యాంకన విధానం | కేటాయించబడిన మార్కులు |
|---|---|---|
| (i) | అసైన్ మెంట్ | 5 |
| (ii) | ప్రాజెక్ట్ వర్క్, సెమినార్, గ్రూప్ డిస్కషన్, రోల్ ప్లే, క్విజ్, ప్రెజెంటేషన్ | 5 |
| (iii) | పచ్చదనం , పరిశుభ్రత కార్యక్రమాలలో పాల్గొన్నందుకు మరియు హాజరుకు | 5 |
| (iv) | మధ్యంతర పరీక్షల ద్వారా | 20+15 |
| | మొత్తం | 50 |

Table Showing the Breakup of CIA Weightage.

## పాఠ్యాంశాలన్నిటికీ అభ్యసన నిర్వహణ విధానం (లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్)

CCE-LMS పోర్టల్ ద్వారా అన్ని సబ్జెక్టులకు, పేపర్లకు, పాఠాలకు సంబంధించి అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో రూపొందించిన 3000శ్రవ్య -దృశ్య పాఠాలు, పాఠ్య సామగ్రి, ప్రశ్నల నిధి ఔత్సాహికులైన విద్యార్థులు ఎప్పుడైనా ఎక్కడినుంచైనా ఉచితంగా ఉపయోగించుకునేవిధంగా అందుబాటులో ఉంచబడ్డాయి. ఉత్తమ అభ్యసనం కొరకు అంతర్జాల మూల్యాంకనం కూడా వీటిల్లో పొందుపరచడమైనది. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో LMS ను విశ్వవ్యాప్తంగా అందరికీ అందుబాటులోకి తెచ్చేవిధంగా సన్నాహాలు జరుగుతున్నాయి.

# నాణ్యతా ప్రమాణాలు

## NAAC గుర్తింపు పొందుటకు కళాశాలలను సన్నద్ధం చేయుట

- కళాశాలలలో పనిచేస్తున్న IQAC ల పనితీరును ఎల్లప్పుడూ పర్యవేక్షించడం కళాశాల విద్యా శాఖ యొక్క మూలబలం. NAAC, NIRF & ISO వంటి జాతీయ సంస్థలు ఏర్పాటుచేసిన ప్రమాణాలకనుగుణంగా తమ పనితీరును మెరుగుపరుచుకోడాని ఈ పర్యవేక్షణలు గుణాత్మకమైన తోడ్పాటునందిస్తాయి. NAAC, UGC వంటి సంస్థలు కాలానుగుణంగా రూపొందించే మార్గదర్శకాలననుసరించి కళాశాలలకు దిశానిర్దేశం చేయడంలో CCE అకాడెమిక్ సెల్ అకుంఠితదీక్షతో పనిచేస్తున్నది. ఉత్తమ NAAC గ్రేడును సాధించే దిశగా పలుస్థాయిల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సన్నద్ధతను నిరంతరం మదింపు చేస్తూ సమీక్షా సమావేశాలు, పర్యవేక్షణలు నిర్వహిస్తూ తగు సూచనలు సలహాలు ఇవ్వబడుతున్నాయి.

- కళాశాలలకు సంబంధించిన సర్వసమగ్ర సమాచారాన్ని కళాశాల విద్యాశాఖ MIS ద్వారా అందుబాటులో ఉంచడం వలన NAAC మదింపు ప్రక్రియలో LMSతో పాటు ఈ MIS కూడా అదనపు బలిమిని చేకూరుస్తున్నది.




**NAAC "A" గ్రేడ్ గుర్తింపు పొందిన కళాశాలలు కళాశాల విద్యాశాఖకు గర్వకారణం !**
**NAAC RAF నందు కూడా ఇదే ఉరవడిని కొనసాగించడం స్ఫూర్తిదాయకం !!**

# భవితకు నిర్దేశనం - ప్రాంగణ ఎంపికలు

## JKC ద్వారా నైపుణ్యాలను మెరుగుపరిచే కార్యకలాపాలు

- పలు నైపుణ్యాలలో శిక్షణనిచ్చుటకు, ఉద్యోగ నియామకాల ప్రక్రియకు వేదికగా నిలిచేందుకు ప్రతీ కళాశాలనందు జవహర్ నాలెడ్జ్ సెంటర్ ను కళాశాల విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసింది.
- ఉద్యోగసామర్థ్యాలను పెంపొందించే సమాచార ప్రసార నైపుణ్యాలు, సాంకేతిక నైపుణ్యాలు, మృదునైపుణ్యాలు, విశ్లేషణానైపుణ్యాలతో కూడిన పాఠ్యాంశాలను వ్రాయించి, రూపొందించి వాటిలో విద్యార్థులకు శిక్షణనిస్తాయి.
- ఔత్సాహిక విద్యార్థులకొరకు జేకేసి వేదికగా ప్రాంగణ ఎంపికల ద్వారా ఉద్యోగ నియామకాల కోసం జాబ్ డ్రైవ్ లు ఏర్పాటు చేయబడ్డాయి.
- జీవన నైపుణ్య-నైపుణ్యాభివృద్ధి కోర్సులపై దృష్టి సారించి సంబంధిత పాఠ్యాంశాలను వ్రాయించి, పాఠ్యపుస్తకాలను ముద్రించి, వాటి బోధనకై అధ్యాపకులకు శిక్షణ నివ్వడం జరిగినది.
- విద్యార్థులకు అదనపు లబ్ధిని చేకూర్చేవిధంగా Microsoft upskilling Programme, Spoken Tutorial of IIT Bombay, Cisco, TCS ల సౌజన్యంతో వివిధ రకాలైన online కోర్సులు విజయవంతంగా పూర్తి చేయుటకు అవకాశం కల్పించబడింది.
- కళాశాలలు సైతం PG, B.Ed ప్రవేశపరీక్షలకు, Bank వంటి ఉద్యోగాల కొరకైన పోటీ పరీక్షలకు శిక్షణ నివ్వడంలో తమవంతు కృషి చేస్తున్నాయి.
- అంకితభావం గల మెంటార్లు JKC కార్యకలాపాల నిర్వహణలో కీలక పాత్రను పోషిస్తున్నారు.







Our students trained, certified & placed through JKC &other Skill Enhancement Drives



# సర్వతోముఖాభివృద్ధి

## సహపాఠ్య, అనుబంధ పాఠ్య, సామాజికాభివృద్ధి కార్యకలాపాలలో భాగస్వామ్యం

- విద్యార్థులలో స్వీయ క్రమశిక్షణను, సామాజిక స్పృహను కల్పించుటకు కళాశాల స్థాయిలో NCC మరియు NSS యూనిట్లను పెంచుటకు అధికారిక స్థాయిలో విస్తృత చర్యలు చేపట్టబడ్డాయి. అధ్యాపకుల శిక్షణా కార్యక్రమంలో యోగా సాధనలో శిక్షణనిచ్చి కళాశాలల్లో యోగసాధన నిరంతర అభ్యసన ప్రక్రియగా ప్రోత్సహించబడుతున్నది.

- సామాజికాభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా పరిసరప్రాంతాలలో గల గ్రామాలను దత్తత తీసుకునేవిధంగా కళాశాలలను కమీషనరేట్ ప్రోత్సహిస్తున్నది. NCC మరియు NSS యూనిట్ల సారథ్యంలో కళాశాలల తరఫున ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు, అవగాహన ర్యాలీలు వంటి పలు సామాజికాభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా జరుగుతున్నాయి.




కళాశాలల స్థాయిలో జరుగున్నప్రతిభా ప్రోత్సాహక మరియు సామాజికాభివృద్ధి కార్యక్రమాలు




- విద్యార్థులలో నిబిడీకృతమైన విద్య, వైజ్ఞానిక, సాంకేతిక, సాంస్కృతిక, క్రీడా నైపుణ్యాలను గుర్తించి వెలికితీసి వారి విశేష ప్రతిభా పాటవాలను సత్కరించుటకు 2022-23 విద్యాసంవత్సరం నుండి "వార్షిక వేడుక'" నిర్వహణకు కళాశాల విద్యాశాఖ సమాయత్తమౌతున్నది.

- సాంకేతిక బోధనోపకరణాలను ఉపయోగించి సహపాఠ్యాంశ కార్యకలాపాలలో విద్యార్థులను నిమగ్నం చేస్తూ చేసే భాగస్వామ్య అభ్యసన విధానం వినోదాత్మకంగా పరిఢవిల్లుతున్నది. ఆన్లైన్ క్విజ్లు, డిజిటల్ అసైన్మెంట్లు వంటి సాంకేతిక ఉపకరణాల ద్వారా విద్యార్థులకు బోధించేటట్లు అధ్యాపకులను పలు సాంకేతిక మాధ్యమాల వినియోగంలో సుశిక్షితులుగా తీర్చిదిద్దడమైనది.

# సర్వతోముఖాభివృద్ధి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో క్రీడాభ్యసనం

శారీరకంగాను మానసికంగానూ విద్యార్థిని ఉత్తమోత్తమంగా తీర్చిదిద్దడం విద్య యొక్క సమున్నత లక్ష్యం. ఆరోగ్యకరమైన మానసిక స్థితికి ఆరోగ్యకరమైన దేహం ఆవశ్యకత ఎంతో ఉన్నది. వ్యాయామ శిక్షణ/సాధన పరిపూర్ణమైన విద్యాభ్యాసంలో అంతర్భాగం. క్రీడలు-ఆటలు విద్యార్థులలో క్రీడాస్ఫూర్తి, జట్టు లక్ష్యసాధన, క్రమశిక్షణ వంటి గుణగణాలను ప్రోదిచేసి పరిపూర్ణమైన వ్యక్తిత్వాన్ని రూపొందించడానికి దోహదం చేస్తాయి. గెలుపోటములను సమానంగా స్వీకరించే స్ఫూర్తిని నింపుతూ విద్యార్థులను మూర్తిమత్వంగల క్రీడాకారులుగా తీర్చిదిద్దుతాయి.

క్రీడలు మరియు ఆటపాటల్లో పాల్గొనుట ద్వారా జట్టుగా పనిచేయడం, ఆత్మవిశ్వాసం, జవాబుదారీతనం, బాధ్యతాయుతంగా వ్యవహరించడం, స్వీయ క్రమశిక్షణ వంటివి అలవడి, నిజజీవితంలోనూ నిర్దేశిత లక్ష్యాలను సాధించుటకు సమాయత్తం చేస్తాయి.

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో క్రీడలు మరియు ఆటపాటల వంటి అనుబంధ పాఠ్యాంశాల ఆవశ్యకతను ధృఢంగా విశ్వసిస్తూ,కళాశాల స్థాయి నుండి అంతర్జాతీయస్థాయివరకు విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొనేవిధంగా వైవిధ్యభరితమైన కార్యక్రమాలు నిర్వహింపబడుతున్నాయి.
- విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలు పెంపొందించుటకు, సంబంధిత క్రీడా రంగాలలో నిరంతర సాధన కొరకు అనువైన వసతులనుకల్పిస్తూ, సాధన సామగ్రిని అందిస్తూ కళాశాలలలో సర్వసమగ్రమైన క్రీడా ప్రాంగణాలు, అధునాతన వ్యాయామశాలలు ఏర్పాటుచేయబడ్డాయి. వివిధస్థాయిలలో తలపడుటకు సుశిక్షితులైన క్రీడాకారులను తయారుచేయుటలో వ్యాయామ అధ్యాపకులు నిమగ్నమైఉన్నారు.




ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో
సాధించిన పురస్కారాలకు ఓ మచ్చుతునక

# సర్వతోముఖాభివృద్ధి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో జాతీయా సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.)

- సామాజిక సేవలో కళాశాల విద్యార్థులను భాగస్వామ్యం చేయుట ద్వారా ఉన్నత వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాలనే సమున్నతాశయంతో కళాశాలను - సమాజాన్ని (పరిసర గ్రామాలను) అనుసంధానంచేసే స్వచ్ఛంద యువజన సంస్థ జాతీయ సేవా పథకం.

- కళాశాల స్థాయి విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాల్ని పెంపొందించి, సామాజికంగా వైవిధ్యభరితమైన జీవన వ్యక్తిత్వాలకు సంబంధించిన లౌకిక జ్ఞానాన్ని సంపాదించుకునేవిధంగా వ్యక్తిగతంగానూ, ఉమ్మడి జట్టుగానూ ఎదగడానికి ఈ ఎన్.ఎస్.ఎస్. దోహదపడుతుంది.

- సంక్లిష్టభరితమైన పరిస్థితులను ఎదుర్కొనే చాతుర్యంతో పాటు ఉదాత్తమైన జీవితాన్ని తీర్చిదిద్దుకునే మెళుకువలు విద్యార్థులు నేర్చుకోగలరు. రాష్ట్రంలో గల మొత్తం 166 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 129 కళాశాలలు ఎన్.ఎస్.ఎస్. యూనిట్లు కలిగి ఉన్నాయి.

- ఈ కళాశాలల ఎన్.ఎస్.ఎస్. యూనిట్లలో గల విద్యార్థి వాలంటీర్లు సమీప గ్రామాలను దత్తత చేసుకుని పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.




A representatve picture of an NSS Unit @ GDCs

# సర్వతోముఖాభివృద్ధి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్యాడెట్ కోర్ (ఎన్.సి.సి.)

- దేశ యువతలో జాతీయ సర్వసమగ్రత్వ స్ఫూర్తిని, దేశభక్తిని పెంపొందించి సర్వగుణసంపన్నమైన నాయకత్వలక్షణాలుగల భావిపౌరులనుగా తీర్చిదిద్దే మహదాశయంతో విద్యార్థులకు సైనికతరహా శిక్షణనిస్తున్ను న్న అతిపెద్ద ఏకైక భారతీయ యువజన సంస్థ జాతీయ క్యాడెట్ కోర్.

- రాష్ట్రంలో గల మొత్తం 166 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో 43 కళాశాలలందు త్రివిధ దళాలకు చెందిన ( సైనిక, నావిక, వైమానిక) యూనిట్ల యందు 4894 మంది క్యాడెట్లు తర్ఫీదు పొందుతున్నారు.

- కళాశాలలో రెండేళ్ళ శిక్షణ అనంతరం నిర్వహించే B సర్టిఫికేట్ పరీక్షలోను, మూడేళ్ళ శిక్షణ అనంతరం నిర్వహించే C సర్టిఫికేట్ పరీక్షలోను ఉత్తీర్ణులైన క్యాడెట్లు భారతీయ రక్షణ రంగానికి చెందిన ఉద్యోగభర్తీల్లో ప్రత్యేక రిజర్వేషన్ ద్వారా నేరుగా ఎంపికయ్యే సువర్ణావకాశం పొందుతారు.

- సబ్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్, కేంద్ర సైనిక బలగాలకు చెందిన ఉద్యోగాల ఎంపిక ప్రక్రియలో ఎన్.సి.సి. బి సర్టిఫికేట్ గల విద్యార్థులకు 3%, సి సర్టిఫికేట్ గల విద్యార్థులకు 5% ప్రత్యేక రిజర్వేషన్ ను కేంద్ర గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంజూరు చేసినది.

- భారతీయ విమానయాన సంస్థలు, పవన్ హంస లిమిటెడ్, జాతీయ లఘు పరిశ్రమల కార్పొరేషన్ వంటి జాతీయ సంస్థలతో పాటు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలు ఉద్యోగఎంపికలలో ఎన్.సి.సి. బి&సి సర్టిఫికేట్ గల విద్యార్థులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నాయి.



A representatve pictture of an NCC Guard of Honour @ GDCs

# సర్వతోముఖాభివృద్ధి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్యాడెట్ కోర్ (ఎన్.సి.సి.)

- సైనిక శిక్షణతో పాటు అదనంగా ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వగుణాల్ని ప్రోదిచేసే నిస్వార్థపరత్వం, నిజాయితీ, క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం వంటి గుణగణాలను ఆకళింపుచేసుకోవడంవల్ల ఉద్యోగ నియామకాల్లో ఎన్.సి.సి. క్యాడేట్లను ఎంపికచేసుకోవడానికి పలు సంస్థలు ఆసక్తితో ముందుకు వస్తున్నాయి.

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో తర్ఫీదు పొందిన ఎన్ సిసి క్యాడేట్లు దేశనలుమూలలా విస్తరించి విభిన్న రంగాలలో మాతృభూమి సేవయందు నిమగ్నమైఉన్నారు.

## సమగ్రాభివృద్ధికి మద్దతు/చేయూత

- కళాశాలలను సందర్శించిన సందర్భాలలో విద్యార్థులతో ఇష్టగోష్టి కార్యక్రమాలను నిర్వహించే ఉద్దేశ్యంతో గౌరవ కమీషనరు డా. పోల భాస్కర్ గారు "కాఫీ విత్ కమీషనర్" కార్యక్రమాన్ని ప్రారంభించారు.

- అధికారికపంథాలో జరిగే సంప్రదాయానికి తెరదించుతూ స్నేహపూరిత వాతావరణంలో విద్యార్థులతో సంభాషించడానికి కమీషనరుగారు ఉద్దేశించిన కార్యక్రమమిది.

- విద్య, వసతులు, సదుపాయాలు, భవిష్యత్తు ప్రణాళికలతో పాటు పలు వర్తమాన సామాజికాంశాల గురించి ఉత్సాహవంతులైన విద్యార్థులు నిస్సంకోచంగా, స్వేచ్ఛగా తమ అభిరుచులను, అభిప్రాయాలను పంచుకుని, శాఖాధిపతి స్థాయి నుండి తగు సలహాలు, మార్గదర్శనం మరియు స్ఫూర్తిని పొందుటకు ఈ కార్యక్రమం సముచితమైన వేదికగా నిలిచింది.

# సాంకేతిక పరిజ్ఞాన మేళవింపు

## పాలనలో Apps & Web Portals వినియోగం

**రాష్ట్రవ్యాప్తంగా కళాశాలలయొక్క సమర్థవంతమైన పాలన కొరకు కళాశాల విద్యాశాఖ 5 మౌళిక విభాగాలకు సంబంధించిన App లను అభివృద్ధి చేసింది. రెండు పాలనా యంత్రాగానికి సంబంధించి మూడు విద్యయుక యంత్రాగానికి సంబంధించిన ఈ APPలు సమర్థవంతమైన పాలనకు అదనపు సాంకేతిక సహకారాన్ని అందిస్తున్నాయి.**

## TLP Map (Academic)

**బోధనాభ్యసన ప్రక్రియ ఉన్నత విద్యాసంస్థ యొక్క ఆయువుపట్టు/జీవనాడి. ఈ App ద్వారా నిర్దేశించబడిన తరగతులు, విద్యార్థుల హాజరు, అధ్యాపకుల శెలవులు, తరగతుల సర్దుబాట్లు వంటి వాటిని అన్ని స్థాయిల్లోనూ అనునిత్యం పర్యవేక్షించడానికి అనువైన సౌలభ్యాన్ని కల్పిస్తున్నది. రోజువారీ తరగతులకు సంబంధించిన బోధనా కార్యకలాపాలలో విద్యార్థుల తరగతులకు సంబంధించి ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్విఘ్నంగా కొనసాగడానికి భరోసానిస్తున్నది.**




Screenshot of the TLP Map

## CIA Map (Academic)

**విద్యాభ్యసన కాలంలో విద్యార్థి యొక్క పురోగతిని నిరంతరాయంగానూ ఏకరూపతతో మదింపు చేయడమనే సవాలుకరమైన ప్రక్రియను CIA App సులభతరం చేసింది. ఈ App ద్వారా విద్యార్థి అభ్యసన తీరుతెన్నులను పలు దశలలో మదింపు చేసి వాటి తాలూకు సమాచారాన్ని నిక్షిప్తం చేస్తూ, సెమిస్టరువారీగా ప్రగతి పత్రం అందజేచే సౌలభ్యాన్ని కల్పిస్తున్నది.**


# సాంకేతిక పరిజ్ఞాన మేళవింపు

## INT – MAP (Academic)

పునర్వ్యవస్థీకరించిన CBCS పాఠ్యప్రణాళిక ప్రకారం 2020-21 విద్యా సంవత్సరం నుండి విద్యార్థికి తప్పనిసరి చేయబడిన ఉపాధి శిక్షణను తమంతటతాముగా అమలుచేయడం కళాశాలలకు దుస్సాధ్యమైన లక్ష్యం. కావున కళాశాల విద్యాశాఖ ఈ App ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదివే విద్యార్థులందరినీ ఉపాధిశిక్షణ కల్పించే పలు పారిశ్రామిక సంస్థలతో అనుసంధానిస్తూ వారి ఉపాధిశిక్షణా విధానపు పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ వాటిలో ఎదురయ్యే ఒడిదుడుకులను, లోటుపాట్లను గుర్తించి వాటిని అధిగమించుటలో విద్యార్థులకు సహాయ సహకారాలనందిస్తోంది.

## GR Map (Administrative)


విద్యార్థులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది ఒక్క మీట (click) నొక్కుట ద్వారా తమ ఫిర్యాదులను సులువైన రీతిలో సమర్పించుటకు, వాటి పరిష్కరణ పురోగతి దశలను తెలుసుకొనుటకు, పారదర్శకంగా సత్వరమే పరిష్కరించే యంత్రాంగాన్ని ఈ App ద్వారా అందుబాటులోకి తేవడమైనది. ఏఒక్క ఫిర్యాదు కూడా అపరిష్కృతంగా మిగిలిపోకుండా ఉండే భరోసాను ఈ App కల్పిస్తున్నది.




**The GR Map Web Portal**

## FC Map (Administrative)

కళాశాలలలకు అధికారిక నియమనిబంధనలకనుగుణంగా నిధుల కేటాయింపులు జరుపుటకు, ఫీజుల చెల్లింపులలో పారదర్శకతను పర్యవేక్షించుటకు ఈ App ఉద్దేశించబడినది. ఆయా విభాగాల క్రింద విద్యార్థులు చెల్లించవలసిన ఫీజుల వివరాలన్నీ ఈ App లో స్పష్టంగా కనిపిస్తాయి. ఏ విభాగం క్రింద వసూలైన ఫీజులను వేటికొరకు వెచ్చించాలో వివరంగా తెలుసుకుని వాటి వినియోగాన్ని అధికారికంగా ధృవీకరించుకొనుటకు, తద్వారా కళాశాల సమగ్రాభివృద్ధికి తోడ్పడుతుంది.






# కళాశాల విద్యా శాఖ

## ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

గరుడాద్రి టవర్స్, గ్రౌండ్ & సెకండ్ ఫ్లోర్స్,
శ్రీ లక్ష్మీనరసింహా కాలనీ, మంగళగిరి, ఆంధ్ర ప్రదేశ్ 522503
www.apcce.gov.in|www.ccelms.ap.gov.in